www.aiche.org/ccps

Process Safety Beacon

http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx

**Messages for Manufacturing Personnel**

This issue sponsored by DEKRA Insight

www.chilworth.com

# తొందరపాటు చర్యలు వ్యర్థాలకు దారితీస్తాయి!

సెప్టెంబర్ 2017



మీరు ఎప్పుడైనా ఒక చిత్తు కాగితాన్ని చెత్త బుట్టలోకి విసరగా, ఆ చెత్త బుట్ట ప్రక్కన పడినదా! మరలా లేచి నాలుగు అడుగులు నడిచి ఆ కాగితాన్ని చెత్త బుట్టలో వేయాల్సివచ్చినదా? దీని వలన మీకు ఏమి తెలిసినది? అనుకున్న దానికన్నా ఎక్కువ శ్రమ తీసుకుని చెత్తను బుట్టలో వేయాల్సి వచ్చింది. మీరు కనుక నాలుగు అడుగులు వెనక్కి వేసి ఆ పని చెయ్యకపోతే ఏమవుతుంది? మీ కొరకు ఆ పనిని వేరొకరు చేయాల్సి ఉంటుంది. ఇదే తరహా పరిస్థితి ప్రోసెస్స్ సేఫ్టీకి కూడా వర్తిస్తుంది. మీరు మొదటిసారి సరిగ్గా చెయ్యకపోతే, మీరు మరలా అదే పని చెయ్యాల్సి ఉంటుంది. లేదా వేరొకరు మీ కొరకు ఆ పనిని మరలా చెయ్యాల్సి ఉంటుంది.

అయితే కొన్ని ప్రోసెస్స్ సేఫ్టీ పనులు నేలపై బురదవలె – క్లియర్‌గా కంటికి కనిపించేవి కావు. ప్రోసెస్స్ సేఫ్టీ పనులను కొన్నింటిని చెయ్యకపోతే (ఉదా:- యంత్ర పరికరాల తనిఖీ, ప్రొసీజర్‌ను ఆచరించడం) మొదటిసారి సరిగ్గా చెయ్యకపోతే, వాటి వలన తీవ్ర పరిణామాలను ఎదుర్కొవలసి వస్తుంది, అది మీకు, మీ సహోద్యోగులకు, మీ కమ్యూనిటీకీ, మీ వాతావరణ పరిసరాలకు – తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తాయి. ఎప్పుడు? ఎక్కడ? ఎలా? ఎవరికి తెలుసు?

1994 Port Neal, Iowa ammonium nitrate fertilizer plant explosion



## ఇది ఎందుకు ముఖ్యమైనది?

సులువు మార్గాలను అవలంబించడం వలన ప్రోసెస్స్ కర్మాగారాలలో అనేక ప్రమాదాలకు దారితీస్తాయి. ఉదా:-

- మీ ప్రొసీజర్‌ను అనుసరించడంలో లోపాలు.
- సరియైన చర్యలు తీసుకోకుండా అలారంలను నొక్కెయ్యడం.
- ప్లాంట్‌ను సందర్శించి ప్లాంట్ పరిస్థితిని తెలుసుకోకపోవడం.
- చెక్ షీట్ లేకుండా ప్లాంట్ ప్రొసీజర్‌ను తయారు చేయడం, మీరు వందల సార్లు ఇలా చేసి ఉండి ఉండవచ్చు. కానీ మనుష్యులు 99% వరకు మాత్రమే సరిగ్గా చేయగలరు. మీరు చెక్ లిస్ట్ లేకుండా పని చేస్తుంటే 10 సార్లు ఒక స్టెప్పును మరిచిపోయే అవకాశం ఉంది.

ఈ తప్పులు చిన్నవిగా ఉన్నా, దాని పరిణామం చాలా తీవ్రంగా ఉంటుంది. సరికాని, ఖచ్చితంగా లేని, తప్పుడుగా వాడిన ప్రొసీజర్ వలన – భారీ ప్రమాదాలకు ఆస్కారం ఉంటుంది, అనేక మంది ప్రాణాలకు, దెబ్బలకు అది దారితీస్తుంది. ఉదా:- డిశెంబర్ 1994లో ఐవోలో పోర్ట్ నియోల్‌లో గల ఎరువుల కర్మాగారంలో జరిగిన ప్రేలుడు సంఘటనలో నలుగురు సిబ్బంది మృత్యువాత పడ్డారు. 18 మందికి గాయాలైనాయి. ప్లాంటులో చాలా భాగం ధ్వంసమైనది, దాని వలన పరిసర ప్రాంత వాతావరణంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. యు.ఎస్., ఈ.పి.ఏ సభ్యుల కమిటీ ప్రమాదాన్ని పరిశీలించి, ప్రమాదానికి కారణం సరియైన లిఖిత పూర్వమైన సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ లేకపోవడంగా నిర్ధారించారు. సరియైన ఎస్.ఓ.పి. లేని పరిస్థితులు – ప్రేలుడుకు దారితీసాయి.

అయితే కష్టమైన పని గురించి ఏమనుకుంటున్నారు? కొన్ని సందర్భాలలో కొన్ని మెట్లు పైకి ఎక్కాల్సి ఉంటుంది, కొన్ని గదుల తలుపులు తీయ్యాల్సి వచ్చి లెవెల్ కొలవాల్సి ఉంటుంది. మరికొన్ని సందర్భాలలో ప్లాంట్ చివరి వరకు వెళ్ళి వాల్వు పరిస్థితిని గమనించాల్సి ఉంటుంది. మీరు బిజీగా ఉన్నప్పుడు కొన్నింటిని వదిలివేయవచ్చును. మరొకరు ఆపనిని అందుకొని చేస్తారు. – నేలపై పడ్డ చెత్తను శుభ్రం చెయ్యడం వలే – కానీ అందరూ తమకి ఎందుకులే అని వదిలేస్తే, ఆపని ఎప్పటికీ పూర్తి అవ్వదు.

## మీరు ఏమి చెయ్యాలి?

- మీ ప్లాంటు ప్రొసీజర్‌ను ఎప్పుడూ అనుసరించండి. ఏమైనా తప్పులు గానీ లోపాలు గానీ ఉంటే మీ సూపర్‌వైజర్‌కు ఆ సమస్యను తెలపండి. ఆ పనిని సరిగ్గా భద్రతతో చెయ్యండి.
- ప్లాంటులో రౌండ్స్ వేస్తున్నప్పుడు ప్రతీ చిన్న విషయాన్ని పరిశీలించండి.
- మీ ప్లాంటులో ఇన్‌స్పెక్షన్ పాయింట్స్‌కు చేరడం కష్టంగా ఉన్నా, ఇన్‌స్ట్రుమెంట్ కేలిబ్రేషన్‌లో లోపాలు ఉన్నా, సరిగ్గా పని చెయ్యకపోయినా, ఏమైనా తెలియని ద్రావణాలు లీకవుతున్నా, చుక్కలుగా బయటికి పైపుల లోంచి వస్తున్నా, ఏమైనా పంపులు ఊగుతున్నా, ప్లాంటుల నుంచి ఏదైనా అసాధారణ శబ్దాలు వస్తున్నట్లు గమనించినా, మీ రౌండు షీట్‌లో వెంటనే నమోదు చేసి మీ సూపర్‌వైజర్ దృష్టికి తీసుకురండి. ప్లాంటులో తెలియని సమస్యలను / లోపాలను ఎవ్వరూ సరిదిద్దలేరని తెలుసుకోండి!

**మొదటిసారి సరిగ్గా చేయడానికి మీకు సమయం లేకపోతే – మరలా ఆ పనిని చెయ్యడానికి మీకు సమయం ఎక్కడ ఉంటుంది ?**

©AIChE 2017. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for any commercial purpose without express written consent of AIChE is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Afrikaans, Arabic, Catalan, Chinese, Czech, Danish, Dutch, English, Filipino, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Hungarian, Indonesian, Italian, Japanese, Korean, Malay, Marathi, Mongolian, Persian (Farsi), Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, Turkish, and Vietnamese.